**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,

తేది : 23 జూలై, 2021.

**విద్యుత్ ప్రయివేటీకరణ బిల్లుని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలి**
**మీటర్లు అమర్చడాన్ని స్వస్తి చెప్పాలి**

విద్యుత్ పంపిణీ ప్రయివేటీకరణకు దొడ్డిదారులు తెరిచి ప్రజలపై భారాలు మోపే విధంగా కేంద్ర క్యాబినెట్ విద్యుత్ రంగంలో ఆమోదించిన "విద్యుత్ పంపిణీ పునరుద్ధరణ పథకాన్ని" తిరస్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ పరిధి ఉండే విద్యుత్ అంశాన్ని కేంద్రం పెత్తనంలోకి తీసుకుంటున్నది. రాష్ట్రాల హక్కుల్ని కాపాడాల్సిన బాధ్యత వైఎస్సార్ ప్రభుత్వంపై వుంది.

ఇటీవల కేంద్ర క్యాబినెట్ విద్యుత్ రంగంలో సంస్కరణలను తెస్తూ "పంపిణీ పునరుద్ధరణ పథకాన్ని" ఆమోదించింది. ఈ పథకం అమలుకోసం రాష్ట్రాలకు ఆదేశాలు పంపారు. విద్యుత్ పంపిణీ రంగాన్ని ప్రయివేటీకరించడం, ఫ్రాంచైజ్‌ల పేరుతో మధ్య దళారీలను ప్రవేశపెట్టడం ఈ పథకం యొక్క లక్ష్యం అని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు. డిస్కాముల నిర్వహణ సామర్థ్యం పెంచాలనే పేరుతో రైతులు, వినియోగదార్లపై భారాలు మోపే ప్రతిపాదనలు ఈ పథకంలో రూపొందించారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో రైతుల పంపుసెట్లకు మీటర్లు బిగించే చర్యలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. వీటిని వెంటనే స్వస్తి చెప్పాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. కేంద్రం వివిధ రూపాల్లో వినియోగదార్లకు అందించే సేవలను ప్రయివేటు ఫ్రాంచైజ్ కంపెనీలకు అప్పజెపితే సామాన్యులకు విద్యుత్ తీవ్ర భారం అవుతుంది. కావున కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరస్కరిస్తూ రాష్ట్ర కేబినెట్‌లో తీర్మానం చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

వినియోగదారులకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రయివేటీకరణకు పూనుకోవాలన్న ప్రతిపాదనల వల్ల రైతులపైనేగాక పట్టణాల్లో వివిధ తరగతుల ప్రజలపై విపరీతమైన భారాలు పడనున్నాయి. ప్రయివేటురంగంలో పంపిణీ వ్యవస్థను ఫ్రాంచైజ్‌లకు అప్పగిస్తే ప్రజల నుండి బలవంతంగా బిల్లులు వసూలు చేయడానికి ఒక యంత్రాంగం అవసరమని, ఇందుకోసం ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేయమని కేంద్రం తాఖీదులో పేర్కొన్నది. దీన్నిబట్టి కేంద్ర క్యాబినెట్ నుండి అందిన "పంపిణీ రంగ పునరుద్ధరణ పథకం" ఎంత ప్రమాదకరమైందో అర్థమవుతుంది. నిధులు ఆశచూపి దీన్ని ఒక స్కీమ్ లాగా అమలు చేయడానికి కేంద్రం ప్రతిపాదించింది. కనుక రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో జరిగే స్మార్ట్ మీటర్లు బిగించడంతోపాటు ప్రయివేటీకరణ ప్రయత్నాలకు స్వస్తి చెప్పాలి. పార్లమెంటు ముందున్న విద్యుత్ ప్రయివేటీకరణ బిల్లును తిరస్కరించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**

**(పేనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి